
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల

బుధవారం | 30-8-2017



20



స్వప్నం... సాకారం

- ఉపయోగంలోకి గోదావరి జలాలు
- ఎత్తిపోతల పథకం ద్వారా బీడు భూములకు సాగునీరు
- రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తి
- 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు

8

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

రైతుల స్వప్నం సాకారమైంది. వృథాగా పోతున్న గోదావరి జలాలు బీడు భూములను తడపనున్నాయి. ప్రభుత్వం చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తికావడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. ధర్మపురి నియోజకవర్గంలో రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తయ్యాయి. దాదాపు 12 వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలం కానుంది. ఐదేళ్ల క్రితమే ఇక్కడ ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టినా అనేక అవాంతరాల మధ్య పనులు ప్రారంభం కాలేదు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకుని భారీ నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో సమస్యను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనుకున్న విధంగా నిధులు మంజూరు చేయడంతో ఎత్తిపోతల పథకాల ను వేగవంతంగా పూర్తి చేయడంతో సాగునీరు అందక వృథాగా ఉంటున్న భూములు పచ్చని పంటల తో కళకళలాడనున్నాయి.



హోరాహోరీగా ఎస్జీఎఫ్ క్రీడలు

- పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల నుంచి హాజరైన క్రీడాకారులు

– జగిత్యాల అర్బన్

20



కబడ్డీ ఆడుతున్న బాలికలు

కొండగట్టులో భక్తుల సందడి



కోనేరు వద్ద భక్తుల రద్దీ

20

జానపద జాతర

- ఆకట్టుకున్న కళాకారుల నృత్యాలు
- అలరించిన కార్యక్రమాలు

20

రైతుల అరెస్టుపై రచ్చ

- కాంగ్రెస్, టీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాగ్వాదం
- రైతు సమన్వయ కమిటీలో రాజకీయ జోక్యంపై చర్చ
- వాడివేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

మధ్య పేజీల్లో



జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, గంగుల కమలాకర్‌ల వాగ్వాదం

సీపీఎస్‌పై ఉద్యమం

- సెప్టెంబర్ 1న ఉద్యోగుల సామూహిక సెలవు
- ఒక్కరైతే ఒంటరే.. ఒక్కటైతే ఉప్పెనే అంటూ ముందడుగు
- రేపు కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు పిలుపు

కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎత్తివేయాలంటూ ఉద్యోగులు ఆందోళనబాట పట్టారు. గురువారం సామూహిక సెలవు పెట్టి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలో దాదాపు 2200 మంది ఉద్యోగులు సెప్టెంబర్ 1న సెలవు పెట్టేందుకు సిద్ధమయ్యారు. వీరికి పలు ఉద్యోగ సంఘాలు మద్దతు తెలుపుతున్నాయి.

9

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల

జగిత్యాలలో నిరసన కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు



ఎస్‌జీఎఫ్ జాతీయ

క్రీడల నిర్వహణకు కృషి

● జిల్లా జట్లకు క్రీడా కిట్లు

● 'ఆంధ్రజ్యోతి'తోఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సయ్య



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ క్రీడలను జిల్లాకు కేటాయిస్తే పోటీలను ఘనంగా నిర్వహిం చేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్సయ్య అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను తెలిపారు.

ఆంధ్రజ్యోతి: నూతన కార్యదర్శిగా మీ అనుభవం?

నర్సయ్య: జిల్లాల పునర్విభజన తర్వాత మొదటిసారి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా నియామకం చాలా సంతోషాన్నిస్తోంది. జిల్లాను క్రీడారంగంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తాను.

ఆంధ్రజ్యోతి: జిల్లా, జోనల్ స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల వివరాలు తెలపండి..?

నర్సయ్య: ఇప్పటికే మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నాము. త్వరలో జిల్లాస్థాయి పోటీల షెడ్యూల్‌ను విడుదలచేసి క్రీడలను నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. తర్వాత మిగతా జిల్లాల ఎస్‌జీఎఫ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి జోనల్‌స్థాయి పోటీలను నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాకు ఏవైనా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు అలాట్ అయ్యాయా?

నర్సయ్య: జిల్లాకు రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు అలాట్ అయ్యాయి. ఈ పోటీలను ఘనంగా నిర్వహించనున్నాం. ఎస్‌జీ ఎఫ్‌ఐ జాతీయ పోటీలను అలాట్ చేస్తే తప్పకుండా నిర్వహిస్తాం.

ఆంధ్రజ్యోతి: రాష్ట్ర పోటీలకు వెళ్లే జిల్లా జట్ల పరిస్థితి ఏమిటి?

నర్సయ్య: రాష్ట్ర పోటీలకు జిల్లా స్థాయి పోటీల్లో నిర్వహించనున్నాం. రాష్ట్ర పోటీల్లో జిల్లాకు మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం. మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ఎంపిక చేస్తాం. జిల్లా జట్లకు క్రీడా దుస్తులను, కిట్లను అందించనున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శిగా మీ కార్యాచరణ ఏమిటి?

నర్సయ్య: ఎస్‌జీఎఫ్ కార్యదర్శిగా మొదట జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాను. భవిష్యత్‌లో అందరి సహకారంతో జాతీయ స్థాయి పోటీలను నిర్వహించాలనుకుంటున్నాను. ఎస్‌జీఎఫ్ క్రీడలకు శాశ్వతంగా ఒక కార్యాలయం, ఒక క్లర్క్‌తో ఉంచేందుకు అధికారులతో చర్చిస్తున్నాం.



యోగాపై పట్టు... ఖేల్

విజయానికి మెట్టు

● రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్: వివిధ క్రీడాంశాల సాధనలో యోగా ఒక భాగమైతే.. క్రీడాకారుల విజయానికి తిరుగే ఉండదు. క్రీడాకారులకు శారీరక ధృడత్వంతోపాటు మానసిక నిశ్చలతను, ధృడ సంకల్పాన్ని, ఏకాగ్రతను, పట్టుదల, శ్రమించేతత్వం, క్రీడా నైపుణ్యతలను యోగా శిక్షణ మెరుగుపర్చి విజయానికి ఒక మెట్టులాగా పనిచేస్తుంది. ఒలంపిక్స్‌లో అపజయాన్ని చవిచూసిన అనేక మంది యోగా మార్గాన్ని అవలంభించి విజయం సాధించటం మనం చూస్తున్నదే... కొన్ని సంవత్సరాల నుంచి ప్రాంతీయ క్రీడా పాఠశాల కరీంనగర్‌లో వివిధ క్రీడలను నేర్చుకొంటున్న వారికి వారివారి క్రీడాంశాలతో పాటు యోగా శిక్షణ తప్పనిసరి, రెజ్లింగ్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, జూడో, వాటర్ స్పోర్ట్స్, విద్యార్థులు వారి క్రీడలతోపాటు యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయడం వల్ల మెరుగైన ఫలితాలు పొందుతున్నారు. ప్రత్యేకంగా యోగాలో ఇప్పటివరకు ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిల్లో పాల్గొని పతకాలు సాధించారు. యోగాలో 18 గోల్డ్, 11 సిల్వర్, 9 బ్రాంజ్, సాధించి తమకు, తిరుగులేదని నిరూపిస్తున్నారు.



జాతీయ స్థాయిలో పతకం సాధిస్తా...

● వి అమిత



నేను గత రెండు సంవత్సరాల నుంచి యోగా చేస్తున్నాను. గత సంవత్సరం ఆదిలాబాద్ జిల్లా బాసరలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా అసోసియేషన్ పోటీల్లో పాల్గొన్నాను. ఈ సారి జాతీయ స్థాయిలో యోగా పోటీల్లో పతకాలు సాధించుటకు నిరంతరం సాధన చేస్తున్నాను. యోగాతో పాటు ఇతర క్రీడల్లోను పాల్గొంటున్నాను.

యోగావల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది..

● ఆర్ సాయి అనిత



యోగాసనం వల్ల రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధించడమే కాకుండా తమకు జ్ఞాపశక్తి పెరుగుతంది. తద్వారా చదివినవి గుర్తుంటున్నది. రోజంతా చురుకుగా ఉంటున్నాను. అటు చదువు క్రమశిక్షణ, పతకాలు సాధించేందుకు యోగా మాకు ఎంతో ఉపయోగపడుతుంది.

జాతీయస్థాయిలో గోల్డ్ మెడలే నా లక్ష్యం...

● వసంత



గత సంవత్సరం ఢిల్లీలో జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ యోగా పోటీల్లో పాల్గొన్నాను. విశేష ప్రతిభ కనబరిచాను. కానీ మెడల్ సాధించలేకపోయాను. ఈసారి ఎక్కువ సాధనచేసి యోగా పోటీల్లో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించాలని ప్రతిరోజు క్రమం తప్పక సాధన చేస్తున్నాను. జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించాలన్నదే నా లక్ష్యం.

క్రీడా పాఠశాలకు మంచి పేరు తేవాలన్నదే లక్ష్యం...

● జి గౌతమి



యోగా చేయడం వల్ల రాష్ట్ర, జాతీయ స్థాయి యోగా పోటీల్లో పతకాలు సాధించాను. అలాగే యోగాతో చిన్న చిన్న వ్యాధులు అస్తమా, దగ్గు, జలుబు, నరాల బలహీనత వంటివి, శ్వాస సంబంధిత, చిన్న పిల్లలకు వచ్చే వ్యాధులు కూడా నయమవుతున్నాయి. యోగాలో అనేక పతకాలు సాధించి క్రీడా పాఠశాలకు మంచి పేరు తేవాలన్నదే నా లక్షయం. అందుకే నిత్య శిక్షణలో పాల్గొంటున్నాను.

క్రీడాకారులకు యోగా ఒక వరంలాంటిది...

● వి కిష్టయ్య, యోగా కోచ్, తెలంగాణ క్రీడా పాఠశాల కరీంనగర్



యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు కేవలం మనస్సుకు సంబంధించిన వ్యాయామం కాదు, మనస్సు శరీరం రెండూ కలిసి కట్టుగా సమైక్యంగా పని చేసి క్రీడాకారుడు విజయం కైవసం చేసుకోడానికి ఉపయోగపడుతుంది. దేహానికి సంబంధించిన వ్యాయామ పద్ధతులు ఎన్ని ఉన్నా మనస్సును నియమించే పద్ధతి లేకేంటే గందరగోళ పరిస్థితులు ఏర్పడతాయి. యోగా సాధన వల్ల క్రీడాకారులకు ఉద్రేకమును, కోపాన్ని, భయాన్ని, క్షణికావేశాన్ని అదుపులో ఉంచుకోవడమే కాకుండా పరిస్థితులకు అనుకూలంగా మంచి ఉద్రేకాన్ని ప్రదర్శించగల శక్తి యోగాద్వారా వస్తుంది.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు

4:30 గంటలకు సుప్రభాతం

5 గంటలకు పూజ కార్యక్రమాలు

6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన

7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.

మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు

● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం



సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి లఘు దర్శనం

రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

పాఠశాలల్లో ఆరోగ్య వ్యాయామ విద్యను ప్రవేశపెట్టాలి

● కె సమ్మయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: వ్యాయామ విద్యలో భాగమైన ఆరోగ్య వ్యాయామ విద్యను రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. పాఠశాల స్థాయిలో ఈ విద్య తప్పనిసరి. విద్యార్థులకు ఆరోగ్యంపై శ్రద్ధ, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తప్పక తెలియజేయాలి. వ్యాయామ ఉపాధ్యాయుల ఒరియంటేషన్ కోర్సులో పీఈటీలకు ఈ విద్యపై శిక్షణ ఇచ్చారు. ఇప్పటి వరకు ఎలాంటి సిలబస్‌ను రూపొందించలేదు. సిలబస్‌తో ఈ విద్యపై పీఈటీలకు అవగాహన కల్పించి వారు విద్యార్థులకు బోధించేలా కృషి చేయాలి. నూతన ఉద్యోగుల పాలిట శాపంలా మారిన సీపీఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేసి పురాతన పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలి. పాఠశాలస్థాయిలో విద్యార్థులకు అన్ని క్రీడాంశాల్లో శిక్షణనిచ్చేందుకు అవసరమైన క్రీడా సామగ్రిని ప్రభుత్వం పాఠశాలలకు అందించాలి. పాఠశాలలకు అవసరమైన క్రీడా నిధులను పాఠశాలలకు నేరుగా అందించాలి. దీంతో విద్యార్థులక వసరమైన పద్ధతిలో నిధులను ఖర్చు చేసే అవకాశం వ్యాయామ ఉపాధ్యాయులకు కలుగుతుంది.



ఉద్యోగి వాయిస్

ఒమన్ నుంచి ఇంటిదారి పడుతున్న వలస కార్మికులు

● మస్కట్‌లో చిరు మెగా యూత్ ఫోర్స్ సహాయం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఉపాధి నిమిత్తం మస్కట్‌కు వెళ్లిన వలస కార్మికులు ఒమన్‌లో కంపెనీ మోసాలకు గురై ఇంటిదారి పడుతున్నారు. ఒమన్‌లోకి సొహార్ నగరంలో ఉన్న పెట్రోన్ గల్ఫ్ కంపెనీలో మంచి జీతం ఉంటుందని వెళ్లి ఏడెనిమిది సంవత్సరాలుగా పని చేస్తుండగా, కంపెనీ యాజమాన్యం జీతాలు ఇవ్వకుండా కంపెనీ చేతులు ఎత్తేయడంతో దాదాపు 900 మంది భారతీయులు వీధిన పడ్డారు. ఇందులో తెలంగాణకు చెందిన దాదాపు 100 మందికి పైగా ఉన్నారు. జగిత్యాల జిల్లాకు చెందినవారు 20 మందికి పైగానే ఉండగా, ఒక్కొక్కరు చేసేదేమీ లేక అక్కడి కంపెనీపై కేసు వేసి, పూర్తి బాధ్యతను రాయబార కార్యాలయానికి అప్పగించారు. మంగళవారం మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులు దాదాపు 200 మందికి ఉచితగా టిక్కెట్లు అందించింది. అయితే ఒమన్‌లోని చిరు మెగా యూత్ ఫోర్స్ ప్రతినిధులు చందక రాందాస్, పోల్సాని లింగయ్యలు 79 మంది తెలుగు కార్మికులకు చేతి ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.1000 అందజేశారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాలకు చెందిన చెన్న వెంకటేశ్వర్లు, నిజామాబాద్ జిల్లా డిచ్‌పెల్లికి చెందిన మెంట్రాజుపల్లికి చెందిన సంగెం చిన్నయ్యతో పాటు మరికొందరు మంగళవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్నారు. వీరిని తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నంగి దేవేందర్ రెడ్డి ప్రోటోకాల్ అధికారులతో కలిసి వీరికి స్వాగతం కలిపి ఓదార్చి ధైర్యం చెప్పారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి స్వగ్రామాలకు వెళ్లేందుకు తెలంగాణ ఎన్ఆర్ఐ విభాగం అధికారి చిట్టిబాబు బస్ ఛార్జీలను అందజేశారు.


ఒమన్‌లో బాధితులకు చేతి ఖర్చులు అందజేస్తున్న చిరు అభిమాన సంఘ ప్రతినిధులు


విమాన టిక్కెట్లు చూపిస్తున్న ఒమన్ బాధితులు



ఒకే సంవత్సరంలో INTER పూర్తి (NIOS)

Inter All Groups Direct SSC Exam April 2018 (Open) B.Sc, B.Li.Sc, M.Li.Sc, M.A, M.Com, M.B.A, M.Sc, MSW Excm, Nov 2017లో కలది. వెంటనే Adm. కొరకు సంప్ర: Student Academy, Jagtial, Cell: 9490862917, 9581708280

AJK-0000

టైలరింగ్ వర్కర్స్ కావలెను

కరీంనగర్‌లో ప్రముఖ లేడీస్ టైలర్‌లో పనిచేయుటకు టైలరింగ్ వర్క్ వచ్చిన వర్కర్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత వెంటకే సంప్రదించండి. సెల్ : 7981436545

AJK-0000

గోల్డ్ ఫైనాన్స్

★ బంగారం బ్యాంకులలో గాని ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తాకట్టు లోనివి విడిపించి మేమె కొనబడును. సంప్రదించండి : 9550026206

AJW-405015

PLOT FOR SALE

కరీంనగర్ మార్కేండేయనగర్ సిరిసిల్లా బైపాస్ రోడ్ డ్యాం దగ్గర పోలీస్ అమరవీరులకు అలాట్ అయిన సేల్ డీల్ గల 45X60 సైజు గల ప్లాటు అమ్మబడును. సంప్ర : సెల్ : 98855 41999

AJK-4227

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్



సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణిలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11274

బ్రాంచ్ మేనేజర్ : 99854 11271

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

మద్యం మత్తులో యువకుల వీరంగం

● మండపం వద్ద యువకులపై దాడి
● వినాయకుడి ప్రతిమలను పడేసిన వైనం
● ఆందోళనకు గురైన మండప నిర్వాహకులు
● పోలీసుల బందోబస్తు
● ఇద్దరు యువకులపై కేసు నమోదు


వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ


వినాయక ప్రతిమను కింద పడేసిన దృశ్యం

జగిత్యాల టౌన్ : జిల్లా కేంద్రంలో మంగళవారం రాత్రి ఓ వర్గానికి చెందిన ఇద్దరు యువకులు మద్యం మత్తులో వీరంగం సృష్టించారు. వినాయక మండ పం వద్ద ఉన్న ఇద్దరు యువకులను రహ దారిపై వినాయక మండపం ఎందుకు పెట్టారు? మీకు ఎవరు అనుమతి ఇచ్చారంటూ చితకబా దారు. అక్కడే ఉన్న కర్రను తీసుకుని మండపం ఎదుట ఉన్న పందిరిని కూల్చివేసి, వినాయక ప్రతి మలను కింద పడవేశారు. దీంతో మండప నిర్వహా కులు ఆందోళనకు గురయ్యారు. విష యం తెలుసు కున్న డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకుని బందోబస్తు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్‌లో ఘనసేన యూత్ ఆధ్వర్యంలో గత శుక్ర వారం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకు డిని ప్రతిష్ఠించారు. ఐదు రోజులపాటు నవ రాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్న ఆ యువ కులు మంగళవారం ఎప్పటిలాగే పూజా కార్య క్రమాలను నిర్వహిస్తున్నారు. పట్టణంలోని చిలుకవాడకు చెందిన ఓ వర్గానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వచ్చి మండపం వద్ద వీరంగం సృష్టించారు. మండప నిర్వాహకులైన దీపక్, రాజు అనే యువకులను చితకబాదారు. మండపం ఎదుట ఉన్న పందిరిని కర్రతో కూల్చివేసి, వినాయక ప్రతిమలను కింద పడవేసి జారుకున్నారు. దీంతో తేరుకున్న యువకులు జరిగిన విష యాన్ని స్థానికులకు తెలపడంతో ఒక్కసారిగా అ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసు కుంది. జగిత్యాల డీఎస్పీ కరుణాకర్, మల్యాల సీఐ కృపాకర్, టౌన్ ఎస్సై ప్రసాద్ అక్కడకు చేరకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. జరిగిన సంఘటన పూర్తి వివ రాలను సేకరించి, ఘటనకు సంబం ధించిన ఇద్దరు యువకులను పట్టుకుని టౌన్ పోలీసులు కేసు నమో దు చేశారు. ఈ విషయంపై డీఎస్పీతో ఆంధ్రజ్యోతి మాట్లాడగా జరిగిన విషయం వాస్తవమేనని, ఘటనకు బాధ్యులైన ఓ వర్గానికి చెందిన ఇద్దరు యువకులను పట్టుకుని కేసు నమోదు చేశామని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అయి తే వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు వినాయక మండపం వద్దకు చేరుకుని పరి స్థితులను అడిగి తెలుసు కున్నారు. కింద పడవేసిన వినాయక ప్రతిమలకు పూజలు నిర్వహించారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వినాయక నిమజ్జనం కోసం ఎస్సారెస్పీ నీరు

● కాకతీయ కాలువకు వెయ్యి క్యూసెక్కుల నీటి విడుదల

జగిత్యాల టౌన్ : జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లో వినాయక నిమజ్జనం కోసం అధికారులు ఎస్సారెస్పీ నీటిని మంగళవారం రాత్రి విడుదల చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకతీయ కాలువ ద్వారా వెయ్యి క్యూ సెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఎస్సారెస్పీ అధికారులు పేర్కొన్నారు. రెండు రోజుల్లోగా జిల్లాలోని ప్రధాన చెరువులు నీటితో నింపుతామని పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి తమచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగిచెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. రుణవసతి క్రింద తమ బకాయిలను తిరిగి చెల్లింపుటలో రుణ గ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో సెప్టెంబర్ 08, 2017న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ఒక వేళ ఈ వేలములో అత్యధిక మొత్తము పొందినచో సదరు మొత్తం సంబంధిత రుణగ్రహీతకు వాపస్ చేయబడును మరియు వేలం తరువాత మొత్తము తక్కువైనచో తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ద్వారా రుణగ్రహీత నుండి మిగులు మొత్తము వసూలు చేయబడును. ముందస్తు సమాచారం లేకుండా వేలము నుండి దిగువ ఖాతాలలో దేనినైనా తొలగించు అధికారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది. తదుపరి ఎట్టి ముందస్తు నోటీసు ఇవ్వకనే వేలము తేదీని మార్పు హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు : గోదావరిఖని	
068205004024	అర్జుల్ రాజమల్లు
068205005419	శ్రీనివాస్ లింగం
068205005360	బత్తుల సదానందం
068205005815	[illegible]
శాఖ పేరు : హుజూరాబాద్, తెలంగాణ	
362905000022	[illegible]
362905000700	[illegible]
శాఖ పేరు : హైదరాబాద్-[illegible]	
111805000343	[illegible]
శాఖ పేరు : హైదరాబాద్-జూబ్లిహిల్స్	
007605004417	K [illegible]
శాఖ పేరు : హైదరాబాద్-ఖైరతాబాద్	
000805016444	శ్రీధర్ రావు [illegible]
శాఖ పేరు : హైదరాబాద్-మలక్‌పేట	
059605000930	[illegible]
శాఖ పేరు : హైదరాబాద్-[illegible] రోడ్	
112105000584	[illegible] S
శాఖ పేరు : హైదరాబాద్-నల్లకుంట	
037005005918	M R K Ch [illegible]
037005006103	[illegible]
శాఖ పేరు : హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
007505013000	హరిచందన్ [illegible]
007505013120	[illegible]
007505013393	[illegible] S
శాఖ పేరు : హైదరాబాద్-శ్రీనగర్ కాలనీ	
068005001706	రామకృష్ణ ప్రసాద్
శాఖ పేరు : హైదరాబాద్-జగిత్యాల	
280805000816	[illegible]
280805001759, 280805001760	[illegible]
280805001829	[illegible]
280805000052	[illegible]
280805000736	[illegible] T
280805000754	[illegible]
280805001802	[illegible]
280805001827	[illegible]
శాఖ పేరు : [illegible]	
068305009488	[illegible]
068305012122	[illegible]
068305012038	[illegible]
068305009268	[illegible]
068305009549	[illegible]
068305004031	[illegible]
068305005831	[illegible]
068305009153	[illegible]
068305010814, 068305010815	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
068305005247	[illegible]
068305006384	[illegible]
068305009426	[illegible] చిన్న లింగయ్య
068305009081	[illegible]
068305012187	[illegible]
068305009802	[illegible]
068305009858, 068305009911	[illegible]
068305010010	[illegible]
068305012160	[illegible]
068305010674	[illegible]
068305010752	[illegible]
068305012060	[illegible]
068305012123	[illegible]
068305012135	[illegible]
068305012149	[illegible]
068305012162	[illegible]
068305012176	[illegible]
068305012200	[illegible]
శాఖ పేరు : సంజీవ రెడ్డి నగర్ మెయిన్	
236305000144	మధుసూదన్ [illegible]
శాఖ పేరు : సిరిసిల్ల, తెలంగాణ	
363205000602	[illegible]
363205000646	[illegible]

సెప్టెంబర్ 08, 2017న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య http://gold.samil.in ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. తదుపరి సమాచారం, నియమ నిబంధనలు, వేలంలో పాల్గొనుటకు నమోదుపొందుట కొరకు ఆసక్తిగల కొనుగోలుదార్లు వెబ్‌సైట్‌లు కు లాగాన్‌చేయవచ్చును లేదా వేలం పోర్టల్‌లు లేదా బ్యాంక్‌ను సంప్రదించవచ్చును. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే అవే నియమ నిబంధనలపై తరువాతి రోజులలో కొనసాగుతుంది అని గమనించగలరు. ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలూ వారి చట్టబద్ధ వారసులకు వర్తించును.

తేది : 29.08.2017
ప్రదేశం : హైదరాబాద్, కరీంనగర్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

పకడ్బందీగా బతుకమ్మ చీరెల పంపిణీ

మల్యాల: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న బతుకమ్మ చీరెలను పకడ్బందీగా పంపిణీ చేయాలని తహసీల్దార్ శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ చీరెల పంపిణీపై వీఆర్‌వోలు, కార్యదర్శులు, రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. మండలంలోని 17 గ్రామాల్లో సెప్టెంబర్ 18, 19 తేదీల్లో 17,533 మంది మహిళలకు చీరెలను పంపిణీ చేయాలని పేర్కొన్నారు. 89 కౌంటర్లు ఏర్పాటు చేసి, చీరెల పంపిణీ చేపట్టాలన్నారు. ఇందుకు తగిన సూచనలను తహసీల్దార్ వివరించారు. కార్యక్రమంలో ఏపీవో చిన రాజయ్య, సీడీపీవో విజయలక్ష్మి, డీటీ ఖాదర్, డీటీసీఎస్ రవికాంత్, ఆర్ఐ హరీష్ పాల్గొన్నారు.

నేడు సమావేశం

మల్యాల : జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా మల్యాల, కొడిమ్యాల మండలాలకు సంబంధించి కొండగట్టులోని శ్రీయాన్స్ హోటల్‌లో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల సాధన సమితి ప్రతినిధులు అయిల్నేని సాగర్ రావు, మల్యాల గణేష్‌లు తెలిపారు.

కేసీఆర్ ప్రచార ఆర్భాటాలు..

గొల్లపల్లి : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేసేది గోరంత అయితే చెప్పేది కొండంతగా ప్రచార ఆర్భాటాలే తప్ప ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర సురేందర్ విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో అలిశెట్టి రవి, గడ్డం సాయిరెడ్డి, బొల్లం గంగారాజం, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల ఎంపిక ప్రారంభం

కొడిమ్యాల: కొడిమ్యాల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో 14, 17 సంవత్సరాల లోపు క్రీడలు బాలురకు ప్రారంభమైనాయి. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్‌రావు, హెచ్‌ఎం నాగరాజు, పీడీలు బన్సీలాల్, రాజేందర్, రాజబాబు, వీర్‌పాల్‌రెడ్డి, అనూప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనార్టీ బాలికల పాఠశాలలో ఖాళీలు

ధర్మపురి: మండలంలోని మగ్గిడి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో మైనార్టీ విద్యార్థులకు చెందిన 114 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో 37, 6వ తరగతిలో 36, 7వ తరగతిలో 41 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆయన వివరించారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బైక్ కారు ఢీ

మల్యాల: కొడిమ్యాల మండలం నాచుపెల్లి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో ఓ కారు నాలుగు బైక్‌లను ఢీ కొట్టింది. కారు డ్రైవర్ అజాగ్రత్తతో ఢీకొనగా గాజుల రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తికి కూడా గాయాలయ్యాయి.

వీసీవోలకు ఉద్యోగ భద్రత కల్పించాలి


ధర్మపురిలో సాక్షరభారత్ కోఆర్డినేటర్ల నిరసన

కొడిమ్యాల: సాక్షరభారతి ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని,కనీస వేతనం అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం ఎంపీడీవో రమేష్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంఈవో జలేందర్, కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు. కొడిమ్యాల ఎంపీడీవో రమేష్ ఉత్తమ ఉద్యోగిగా అవార్డ్ తీసుకున్నందుకు మంగళవారం సాక్షరభారత్ ఉద్యోగులు సన్మానం చేసారు.

ధర్మపురిలో..

వేతనాలు, పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట సాక్షరభారత్ కో ఆర్డినేటర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ధర్మపురి, బుగ్గారం మండలాల నుంచి కో ఆర్డినేటర్లు నిరసన వ్యక్తం చేశారు. ఎంపీడీవో శశికళకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎంసీవో రాజేశం, కో ఆర్డినేటర్లు రాజలింగం, ఆంజనేయస్వామి,మల్లేశం,సంజన, శ్రీలత పాల్గొన్నారు.

మల్యాలలో..

సాక్షరభారత్ గ్రామ సమన్వయకర్తలకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలంటూ మంగళవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. మండల కో ఆర్డినేటర్ కె.మహేష్, గ్రామ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

వెల్గటూర్‌లో..

వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సాక్షర భారత్ వీసీవోలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో పురుషోత్తం రావుకు, తహశీల్దార్ రాజేష్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎంసీవో సత్యం, వీసీవోలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అభ్యసనాభివృద్ధి పెంపొందించాలి


బుగ్గారంలో మాట్లాడుతున్న ఎంఈవో

వెల్గటూర్: విద్యార్థుల్లో అభ్యసనాభివృద్ధిని పెంపొందించే విధంగా ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా సెక్టోరల్ ఆఫీసర్ రాజేశం సూచించారు. మంగళవారం ఆయన ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంను సందర్శించారు. త్రీ ఆర్స్ ప్రోగ్రాం గురించి చర్చించారు. తెలుగు, ఇంగ్లీష్, గణితంలో చతుర్విధ పరిక్రియలు వచ్చేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం భూమయ్య, ఆర్పీలు శ్రీనివాస్, కిష్టయ్య, శ్రీనివాస్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

బుగ్గారంలో..

బుగ్గారం విద్యావనరుల కేంద్రంలో మంగళవారం రెండో రోజు ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఎంఈవో రాజమహేందర్ రెడ్డి సమావేశాన్ని సందర్శించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రతీ విద్యార్థికి చదవడం, రాయడం, గణిత చతుర్విధ పరిక్రియలు వచ్చేలా చేయాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, సీఆర్పీ పురుషోత్తం పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

వెల్గటూర్: అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకొని సీజ్ చేసినట్లు తహశీల్దార్ రాజేష్ తెలిపారు. కోటిలింగాలకు వెళ్లే దారిలో బ్రిడ్జ్ వద్ద ఎడమ వైపు ఎలాంటి పర్మిషన్ లేకుండా మట్టిని తవ్వుతూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు జేసీబీతో పాటు రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు పేర్కొన్నారు.

మృతుడి కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


మృతుడి కుటుంబీకులను పరామర్శిస్తున్న జీవన్‌రెడ్డి

కొడిమ్యాల: కొడిమ్యాల గ్రామానికి చెందిన కొత్తూరి హన్మయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమండ్ల రఘు, గ్రామ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి, నాయకులు ముమ్మాడి స్వామి, కొత్తూరి స్వామి, బండి లక్ష్మీరాజం, బోయిని మల్లేశం, గంగన్న, దేవయ్య, ఉన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

● టీడీపీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాల్‌రెడ్డి

ధర్మపురి: ప్రమాదాల నివారణ కోసం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని టీడీపీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జాడి బాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రాయపట్నం-కొత్తపల్లె మధ్య గల స్టేట్ హైవేపై ప్రమాదాలకు నిలయంగా మారిన గుంతలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో గల రాయపట్నం నుంచి ధర్మారం మండలంలోని పత్తిపాక క్రాసింగ్ వరకు స్టేట్ హైవేపైన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆయన వెంట టీడీపీ నేతలు కిష్టయ్య, చందు, అమర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని సందర్శించిన సెక్టోరల్ ఆఫీసర్

వెల్గటూర్: కుమ్మరిపెల్లి కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం సెక్టోరల్ అధికారి రాజేశం సందర్శించారు. బాలికలకు విద్యా బోధన తీరు ఎలా ఉందని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం వడ్డించాలని సూచించారు. వివిధ రికార్డులను, వసతులను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. బాలికలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట ఎంఈవో చంద్రయ్య, హెచ్‌ఎం భూమయ్య ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడికి గాయాలు

బుగ్గారం: మండలంలోని బీరుసాని గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఆవుల సంపత్ మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంపత్ విధులు ముగించుకొని సాయంత్రం పాఠశాల నుంచి వెల్గటూర్‌లోని తన నివాసానికి ఏపీ 15 ఏఏ 1581 ద్విచక్ర వాహనంపై వెడుతున్నాడు. అదే క్రమంలో వెల్గటూర్ నుంచి స్కూల్ పిల్లలను తీసుకొని వస్తున్న బ్రిలియంట్ మోడల్ స్కూల్‌కు చెందిన ఏపీ 15 వై 1380 నంబర్ గల వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. దీనితో సంపత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

పెగడపల్లిలో పోలీసుల ఆధ్వర్యంలో 3కే రన్

పెగడపల్లి : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో మంగళవారం 3కే రన్ నిర్వహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో 3కే రన్‌ను వైస్ ఎంపీపీ మాదారపు కరుణాకర్ రావుతో కలిసి ఎస్సై వూట్కూరి వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పోతుగంటి శివకు వెయ్యి, ద్వితీయ స్థానంలో నిలిచిన మంద గణేష్‌కు 700, తృతీయ స్థానంలో నిలిచిన ఈర్ల కార్తీక్‌కు 500 నగదు ప్రోత్సాహం, మెమొంటోలను ఎస్సై వెంకట్ రెడ్డి అందించారు. అనంతరం జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న చిన్నం వనిత, పాదం కీర్తక్, కుందేల్ల అర్పిత, బొమ్మెన శిరీషా, గొల్లపల్లి సతీష్, గంట్ర ఆమని, చిన్నం ఐశ్వర్య, ఏడు మ్యాకల ప్రత్యూషలను మెమొంటోలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పీఈటీ ప్రభాకర్, కుందేల్ల ముని, భైర మల్లేశం, పోలీస్ సిబ్బంది ప్రవీణ్, స్వామి పాల్గొన్నారు.


3కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎస్సై

భూ రికార్డుల ప్రక్షాళనే ప్రభుత్వ లక్ష్యం

●ధర్మారంలో రైతు సమన్వయ సదస్సులో చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ●కాళేశ్వరం ప్రాజెక్టుతో 18 లక్షల ఎకరాలకు సాగు నీరు


ధర్మారంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ఈశ్వర్

ధర్మారం: గ్రామ స్థాయిలో అస్తవ్యస్తంగా ఉన్న భూముల రికార్డులను ప్రక్షాళన చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. భూ రికార్డులను సరి చేయడానికి ప్రభుత్వ ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకుని రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తుందని ఆయన చెప్పారు. మంగళవారం ధర్మారంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధర్మపురి నియోజకవర్గ స్థాయి టీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందించే పరిహారంను భూ రికార్డులు సక్రమంగా లేకపోవడం వలన అర్హులైన వారికి అందడం లేదని ఆయన గుర్తు చేశారు.

ఈ నేపథ్యంలో భూమిపై హక్కు ఉన్న రైతుకే అన్ని విధాల ఆర్థిక సహాయం అందాలన్న ఒక చక్కటి ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ప్రణాళికబద్ధమైన నిర్ణయం తీసుకుని వచ్చే నెల 1నుంచి 9 వరకు రెవిన్యూ గ్రామ యూనిట్‌గా తీసుకుని రైతు సమన్వయ కమిటీల నియామకం చేసేందుకు ఆదేశాలు జారీ చేశారని ఆయన చెప్పారు. గ్రామాల్లోని అనుభవజ్ఞులైన రైతులకు కమిటీలో ప్రాధాన్యత కల్పించాలని ఆయన నాయకులకు సూచించారు. ప్రభుత్వం విధించిన గడువులోగా నియోజకవర్గంలో 1నుంచి 5వతేదీలోగా కమిటీల నియామకం కసరత్తు పూర్తి చేసి రాష్ట్రంలో ధర్మపురి నెంబర్ 1, 2 స్థానంలో నిలిచేలా నాయకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కమిటీ విధి విధానాలను ప్రతి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు గాను గతంలోనే ధర్మపురి నియోజకవర్గంలో జమీన్‌బందీ కార్యక్రమంల నిర్వహించి 8వేల మంది రైతుల భూ రికార్డులను సరి చేసినట్లు ఆయన తెలిపారు. ఏ విధంగా ఈ కార్యక్రమం విజయవంతమైనది జగిత్యాల కలెక్టర్ శరత్‌కు కమిషనర్లు నివేదికను తెప్పించుకున్నారని ఆయన గుర్తు చేశారు.

మేడిగడ్డ, సుండిల్లా, అన్నారం,బ్యారేజీలతో పాటు మేడారం రిజర్వాయర్‌లు నిర్మాణమైతే 6జిల్లాలో 18 లక్షల ఎకరాల భూములకు సాగు నీరు అందుతుందని ఆయన వివరించారు. అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు అడ్డు తగులుతున్నారని ఆయన అన్నారు. సదస్సులో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కర్ణ చంద్రశేఖర్‌రావు, ధర్మారం, వెల్గటూర్,గొల్లపల్లి మార్కెట్ చైర్మన్‌లు కొత్త నర్సింహం, ముల్కాల గంగారాం, బాసునాయక్, ధర్మపురి దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్‌లు బాదినేని రాజేందర్, మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింగారావు, 6మండలాల టీఆర్ఎస్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి,నసెందర్, మల్లేశం, వెంకటేశం, రాష్ట్ర ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు బాస్కర్‌నాయక్, నాయకులు పూస్కూరు జితేందర్‌రావు, దొరిశెట్టి వెంకటయ్య, సింహాచలం రవి, ధర్మపురి నియోజకవర్గంలోని ఆరు మండలాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

వేంపేటలో అలరించిన బాక్సింగ్ పోటీలు

మెట్‌పల్లి: మండలంలోని వేంపేటలో మార్గదర్శి ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బాక్సింగ్ పోటీలు ఆకట్టుకున్నాయి. జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడాకారుడు ఏలేటి ముత్తయ్యరెడ్డి నేతృత్వంలో బాక్సింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏలేటి లక్ష్మి, ఉపాధ్యాయులు రేఖా, రాణి, వసుందర, సుఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సాక్షరత అభియాన్ కేంద్రం ప్రారంభం

మెట్‌పల్లి: మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో మంగళవారం ప్రధానమంత్రి డిజిటల్ సాక్షరత అభియాన్ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఇల్లెందుల కాంతమ్మ, జిల్లా మేనేజర్ మమత, కోఆర్డినేటర్ సతీశ్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. డిజిటల్ సాక్షరత అభియాన్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్, వీఆర్వో మహమూద్, ఎంపీటీసీ సభ్యురాలు కమల, కేంద్ర నిర్వాహకులు నాగేశ్వర్, పల్లికొండ ప్రవీణ్, స్వర్ణలత పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సెప్టెంబర్ ఒకటో తేదీన పెన్షన్ విద్రోహ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు విజయ్, పులి రమేశ్, వేణు, రాజేందర్, సుధాకర్, విజయ్ భాస్కర్, ప్రణీత్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

మెట్‌పల్లి టౌన్: పట్టణంలో కొనసాగుతున్న వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు. పట్టణంలోని బోయవాడలో గల సిద్ధి వినాయక అసోసియేషన్ గణనాథుని వద్ద గరిక పూజను నిర్వహించారు. ప్రతిష్ఠాపించిన మట్టి వినాయకుడు భక్తులను ఆకట్టుకుంటున్నాడు.

మెట్‌పల్లి: బెహరాన్‌లో పలువురు తెలంగాణ వాసులు మంగళవారం వినాయక నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జగిత్యాల, మెట్‌పల్లి, నిర్మల్, ఆర్మూర్ తదితర ప్రాంతాల నుంచి ఉపాధి నిమిత్తం బెహరాన్‌కు వెళ్లిన పలువురు తెలుగు వారు గణనాథునికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బెహరాన్ ఎన్‌ఆర్ఐ టీఆర్ఎస్ సెల్ అధ్యక్షుడు రాధారపు సతీశ్ నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని గుండంపల్లి గ్రామంలో వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా స్థానిక రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ సతీశ్ హాజరై అన్నదానం చేశారు.స్థానిక పంచాయతీ పాలకవర్గంతో పాటు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

మల్లాపూర్: ఎస్సీ కార్పొరేషన్ కింద దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. సిండికేట్ బ్యాంక్ మొగిలిపేట, వేంపేట, మల్లాపూర్ కేడీసీసీ పరిధి దరఖాస్తు దారులను ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూప, ఆయా బ్యాంకుల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కృషి


శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: గీత కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని మెట్‌పల్లి గౌడ సంఘం -2 అధ్యక్షుడు గైని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో గౌడ సంఘం - 2 నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గైని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా మార్క కనకయ్య, కార్యదర్శిగా సారయ్య, కోశాధికారిగా సుదవేని కిషన్, కార్యవర్గ సభ్యులుగా పూదరి శ్రీనివాస్ గౌడ్, బుర్ర పెద్ద శీను, గైని దుర్గయ్య, చెప్యాల అరుణ్, మంద రమేశ్, రాములు, యాదయ్య, అరుణ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు భేష్

- ఐదు నెలల్లో 606 ప్రసవాలు
- ఆదర్శంగా నిలుస్తున్న మెట్‌పల్లి ఆసుపత్రి

మెట్‌పల్లి: మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో ప్రసవాలు జరుగుతున్నాయి. గడిచిన ఐదు నెలల్లో సుమారు 576 ప్రసవాలను నిర్వహించి వైద్యులు శభాష్ అనిపించుకుంటున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 16 రకాల వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్‌ను ఇస్తుండడం, సర్కారు ఆసుపత్రులో మెరుగవుతున్న వసతులు, వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది సేవలు సంతృప్తికరంగా ఉంటుండడంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. గత ఏప్రిల్, మే, జూన్, జూలే నాలుగు నెలల్లో మెట్‌పల్లి ఆసుపత్రిలో 462 ప్రసవాలు జరగడం ఇందుకు నిదర్శనం. ప్రస్తుత ఆగస్టులో 29వ తేదీ వరకు 144 ప్రసవాలు నిర్వహించారు. ఆగస్టు మాసాంతం వరకు 150కుపైగా ప్రసవాలు జరపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. గడిచిన నాలుగు నెలల్లో ఆసుపత్రిలో 462 ప్రసవాలు నిర్వహించగా ఇందులో 93 ప్రసవాలు సాదారణంగా, 369 ప్రసవాలు సిజేరియన్. ఏప్రిల్ మాసంలో 103 ప్రసవాలు జరపగా ఇందులో 86 సిజేరియన్, 17 సాదారణ ప్రసవాలు, మేలో 122 ప్రసవాలు జరపగా ఇందులో 92 సిజేరియన్, 30 సాదారణ ప్రసవాలు, జూన్ మాసంలో 114 ప్రసవాలు జరపగా ఇందులో 86 సిజేరియన్, 28 సాదారణ ప్రసవాలు, జూలై మాసంలో 123 ప్రసవాలు జరపగా ఇందులో 105 సిజేరియన్, 18 సాదారణ ప్రసవాలు జరిపారు. ప్రస్తుత ఆగస్టు మాసంలో అత్యధికంగా



మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి

ప్రసవాలను జరపడానికి అధికారులు కృషి చేస్తున్నారు. గత నాలుగు నెలల్లో జరగని విదంగా అత్యధికంగా ప్రసవాలు నిర్వహించి రికార్డు నెలకొల్పడానికి వైద్యులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు 144 ప్రసవాలు ఆగస్టులో జరిగాయి. వచ్చే రెండు రోజుల్లో సుమారు ఐదు ప్రసవాలు నిర్వహించనున్నారు. కేసీఆర్ కిట్ పంపిణీ ప్రారంభించిన అనంతరం ఆసుపత్రిలో గతంలో కంటే సుమారు ముప్పాతిక శాతం ప్రసవాల సంఖ్య పెరిగింది.

రోగులకు ఉచిత భోజన వసతి...

ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్‌పేషంట్‌గా చేరే ప్రతి రోగికి, అతని సహాయకునికి ఉచిత భోజన వసతి అందుతోంది. రెండు పూటలా ఉచిత భోజన వసతిని సత్యసాయి సేవా సమితి నిర్వహిస్తోంది. ఇందుకుగానూ ఆసుపత్రి ఆవరణలో ప్రత్యేక గదిని అధికారులు కేటాయించారు. సత్యసాయి నిత్యాన్నదాన ట్రస్టు ద్వారా ఉచిత భోజన వసతిని బెడ్‌ల వద్దకే కల్పిస్తున్నారు. దీంతో రోగితో పాటు అతని వెంట వచ్చిన సహాయకులకు ఇబ్బంది తప్పినట్లయింది.

● ప్రైవేటు ఏజన్సీ ద్వారా మన్నికైన సేవలు

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరే వ్యక్తులకు సహాయ బాధ్యతలను ప్రయివేటు ఏజన్సీకి అధికారులు అప్పగించారు. పలు సందర్భాల్లో రోగికి అవసరమైన మూత్ర పరీక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్, ఎక్స్‌రే తదితర పరీక్షలు గతంలో రోగి కుటుంబ సభ్యులుగానీ, బందు మిత్రులు గానీ దగ్గరుండి చేయించుకునే వారు. కానీ ప్రస్తుతం పరిస్థితి తారుమారు అయింది. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి అధికారులు ప్రైవేటు ఏజన్సీ ద్వారా సంరక్షకులను నియమించింది. రోగి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి తిరిగి డిశ్చార్జ్ అయి ఇంటికి వెళ్లే వరకు రోగి బాగోగులను సంరక్షకులు దగ్గరుండి చూసుకుంటున్నారు.

మంచంపై కదలలేని స్థితిలో ఉన్న రోగులకు వ్యర్థాల తొలగింపు, దుస్తులు మార్చడం వంటి పనులను ప్రయివేటు ఏజన్సీ ద్వారా నియమితులైన సంరక్షకులు చేస్తున్నారు. దీంతో ఆసుపత్రిలో ఔట్‌పేషంట్ సంఖ్య గతంలో కంటే పెరిగి ప్రస్తుతం సుమారు 300 నుంచి 400 వరకు ఉంటోంది. ప్రతీ నెల వందకు పైగా ప్రసవాలు జరుగుతున్నాయి. కాగా ఆసుపత్రి స్థాయి 50 పడకలు 100 పడకల స్థాయికి పెంచకపోవడంతో పలు ఇబ్బందులు తప్పడం లేదు. పెరుగుతున్న రోగుల సంఖ్యకు అనుగుణంగా ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేసి నూతన పోస్టులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సమష్టి కృషితోనే సత్ఫలితాలు...



ప్రతీ నిత్యం వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది సమష్టిగా శ్రమించడం వల్లే సత్ఫ లితాలు సాధ్య మవుతున్నాయి. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సలహాలు, సూచనలు, సహకారాలను అడుగడుగునా తీసుకుంటూ ఆసుపత్రిని అభివృద్ధి వైపు నడిపిస్తున్నాం. మున్ముందు మరిన్ని సత్ఫలితాలు సాధిస్తాం.

– డాక్టర్ అమరేశ్వర్, ఆసుపత్రి సూపరింటెండెంట్, మెట్‌పల్లి

సంతృప్తికరమైన సేవలతోనే లక్ష్యాలు సాధిస్తున్నాం...



ప్రభుత్వ ఆసుపత్రికి పలు సమస్యలపై వచ్చే రోగులకు, గర్భిణీలకు సంతృప్తికరమైన సేవలను వైద్యులు, ఉద్యోగులు, సిబ్బంది అందిస్తుండడం వల్లే నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధిస్తున్నాము. ఇందుకు ప్రతీ ఒక్కరి కృషి అందుతోంది. సర్కారు ఆసుపత్రిపై ప్రజల్లో నమ్మకం రోజురోజుకు పెరుగుతోంది.

– డాక్టర్ పెంచలయ్య, ఆసుపత్రి వైద్యుడు, మెట్‌పల్లి

క్రీడలతో బహుళ ప్రయోజనాలు

- లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్

మెట్‌పల్లి: క్రీడలతో బహుళ ప్రయోజనాలు ఉంటాయని మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో విద్యార్థులు, యువకులను నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్న పలువురు క్రీడోపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. పలు సందర్భాల్లో క్రీడలను విరివిగా నిర్వహించడానికి యువజన, కుల, స్వచ్ఛంద సంస్థ సభ్యులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి వాసాల వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలీస్ శ్రీనివాస్, నాయకులు ముద్దం ప్రసాద్, మహేందర్, అజయ్, ప్రతాప్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● క్రీడోపాధ్యాయులకు సన్మానం

మండలంలోని వేంపేటలో క్రీడోపాధ్యాయుడు కొమురయ్యతో పాటు పలువురు క్రీడాకారులను మంగళ వారం


క్రీడాకారులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ నాయకులు

పలువురు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని పీఈటీ కొమురయ్య, జాతీయ క్రీడాకారులు ఏలేటి ముత్తయ్యరెడ్డి తదితరులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వీరితో పాటు జాతీయ స్థాయిలో ఖోఖో క్రీడలో బహు మతులు అందుకున్న ప్రశాంత్‌ను సత్కరించారు. ఈ కార్య క్రమంలో సేవా భారతీ అధ్యక్షుడు రాజమల్లయ్య, నాయ కులు రఘు, రామస్వామి, దినేశ్, అజయ్ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి

– మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి

మెట్‌పల్లి: విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండ లంలోని వెంకట్రావుపేట శివారులో గల మనోహర గార్డెన్స్‌లో జ్ఞానో దయ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వ హించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. తల్లిదండ్రులు, గురువులు మెచ్చుకునే విధంగా సత్ఫలితాలు పొందాలన్నారు. నిరంతర కృషితో లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సీఐ సురేందర్, ఎస్ఐ అశోక్, కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీని వాస్, ప్రిన్సిపాల్ వెంకటరమణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ అవినాశ్, వైస్ ప్రిన్సిపాల్ రాజు పాల్గొన్నారు.


అవగాహన సదస్సుకు హాజరైన డీఎస్పీ

కన్నుల పండువగా వినాయకుడికి మధునాభిషేకం

మెట్‌పల్లి: పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో కొనసాగుతున్న వినాయక నవరాతో్రత్సవాల్లో భాగంగా మంగళవారం వినాయకునికి మధునాభిషేకం కన్నుల పండువగా జరిగింది. దేవాలయంలో ఉదయం నుంచి పలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు జరిపారు. పురోహితులు మారుతీ శర్మ నేతృత్వంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిపారు. అన్నపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొంతుల రాజ్‌కుమార్, నాయకులు మహజాన్ నర్సింలు, తోట పెంటయ్య, చొక్కయ్య, గణేశ్, శివకుమార్ పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి. WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు

జగిత్యాల స్టాఫర్,9985411284,	జగిత్యాల టౌన్, 9618670108
జగిత్యాల అగ్రికల్చర్,9440231172	బీర్‌పూర్, 9394881518
జగిత్యాల రూరల్,9949111531	సారంగాపూర్, 9949323638
రాయికల్, 9440023248	మేడిపల్లి, 9849011819

సర్కారు బడికి రక్షణ కరువు

- ప్రహరీ లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందులు
- మందుబాబులకు అడ్డాగా మారిన పాఠశాల ఆవరణ

జగిత్యాల రూరల్: ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ఆవరణలో సంచరిస్తున్న పశువులు పరిసరాలను అపరిశుభ్రం చేస్తున్నాయి. రాత్రి వేళల్లో మందుబాబులకు అడ్డాగా మారుతోంది. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. రహదారిని ఆనుకొని ఉన్న పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని ప్రచారం చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. జగిత్యాల మండలం తిప్పన్నపేట గ్రామ పంచాయతీకి అనుసంధానమైన పెరుకపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ నిర్మించకపోవడంతో ప్రమాదకరంగా మారింది. పాఠశాల ముందు నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి ఉంది. విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ప్రమాదకరంగా ప్రధాన రహదారి ఉండడంతో విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం



ప్రహరీ లేని పెరుకపల్లెలోని పాఠశాల

సంభవిస్తుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల ముందు తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, విద్యార్థుల భద్రతను గాలికి వదిలేశారని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించాలని, పాఠశాలకు వెంటనే ప్రహరీ నిర్మించాలని కోరుతున్నారు.



పాఠశాల ఎదుట ప్రధాన రహదారి

ప్రహరీ నిర్మించాలి

-గంగాధర్, తిప్పన్నపేట



పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి. రోడ్డు పక్కనే ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించాలి.

గ్రామాల్లో ఇంటింటి సర్వే

బీర్‌పూర్: మండలంలోని నర్సింహులపల్లె, కమ్మునూర్, కోమన్‌పల్లి గ్రామాల్లో మంగళవారం రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టా పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకాలను పరిశీలించారు. రికార్డుల్లో సరి చేశారు. వీఆర్‌వోలు సంజీవ్, భూమయ్య, నచ్చయ్య, నర్సయ్య, వీఆర్‌ఏలు రాజేష్, మల్లేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

జగిత్యాల రూరల్: వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాన వయోజన విద్య కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం సాక్షరభారత్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. 2010 నుంచి ఇప్పటివరకు గ్రామాల్లో అక్షరాస్యతను పెంచుతూ ప్రభుత్వ పథకాల విజయవంతానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు.

వినాయక మండపాల్లో అన్నదానం

బీర్‌పూర్: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయక మండపం, గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమైన నూతన భవనంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద మంగళవారం మండపాల నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ కోనపల్లి అనిత గంగాధర్, ఉప సర్పంచ్ భైరవేని ఆంజనేయులు, కార్యదర్శి లక్ష్మణ్, వార్డు సభ్యులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఘనంగా హీరో నాగార్జున జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలో మంగళవారం అక్కినేని ఫ్యామిలి ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హీరో నాగార్జున జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వాల్మీకి అవాసంలో విద్యార్థులకు పండ్లు, పెన్నులను అందజేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. బాలాజి థియేటర్‌లో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షుడు కల్లు అరుణ్ కుమార్, అసోషియేషన్ సభ్యులు శ్రీనివాస్, సాగర్, గంగారాజం, సురేష్ పాల్గొన్నారు.

ఉద్యాన మహోత్సవానికి తరలిన రైతులు



ఉద్యాన మహోత్సవానికి వెళ్తున్న జిల్లా రైతులు

జగిత్యాల అగ్రికల్చర్: హైదరబాద్‌లో జరుగుతున్న తెలంగాణ ఉద్యాన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా రైతులు మంగళవారం తరలివెళ్లారు. ఈనెల 27న నుంచి 31వ తేదీ వరకు ఐదు రోజులపాటు హైదరబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లో పీపుల్స్ ప్లాజాలో తెలంగాణ ఉద్యాన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యాన మహోత్సవంలో దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధునిక పద్ధతులు, యంత్రాలు, అధునిక వంగడాలు, ఉద్యాన పంటల ప్రదర్శిస్తున్నారు. ఉద్యాన శాఖ అధికారులు జావిద్‌పాషా, శర్మ ఉన్నారు.

● ఆకట్టుకున్న స్టాల్స్

హైదరబాద్‌లో నిర్వహిస్తున్న ఉద్యాన మహోత్సవంలో సుమారు 123 వరకు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్‌లో నూతన వంగడాలు, కొత్త టెక్నాలజీతో తయారుచేసిన పరికరాలు, ఆధునిక పంటలు, నూతన పనిముట్లను ప్రదర్శించారు. కూరగాయలు, ఆకుకూరలు, ఉద్యాన పంటల ఉత్పత్తులతో వివిధ రకాల జంతువులు, బొమ్మలు, ఇతర వస్తువులు ఈ ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచాయి. దేశవ్యాప్తంగా ఉన్న నూతన టెక్నాలజీ అంతా ఈ ఉద్యాన మహోత్సవంలోనే ఏర్పాటు చేయడం విశేషం. ఇలాంటివి రైతులు తెలుసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్ పేర్కొన్నారు.

ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి బైఠాయింపు

రాయికల్: ప్రేమించి మోసం చేశాడని మండలకేంద్రంలోని ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు మంగళవారం బైఠాయించింది. స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన ఇంద్రాల అరవింద్ మల్లాపూర్ మండలం రేగుంటకు చెందిన రాజమణిని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఏడాది క్రితం రాజమణిని రాయికల్‌లోని అద్దె ఇంట్లో ఉంచి గల్ఫ్‌కు వెళ్లాడు. అక్కడి నుంచి ప్రతీనెల ఖర్చుల నిమిత్తం డబ్బులు పంపించాడు. నెలరోజులుగా అరవింద్ నుంచి సమాచారం లేకపోవడం, డబ్బు పంపకపోవడంతో విచారించింది. ఇటీవల అరవింద్ స్వగ్రామానికి వచ్చి తనకు కనిపించకుండా తిరుగుతున్నాడని, వేరే యువతిని పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని బాధితురాలు తెలిపింది. దీంతో అరవింద్ ఇంటికి వెళ్లి బైఠాయించింది. అరవింద్ కుటుంబసభ్యులు బెదిరించడంతో విషయం తెలుసుకున్న పోలీసులు న్యాయం చేస్తామని ఆమెను స్వగ్రామానికి పంపారు.

పాఠశాలలకు క్రీడా సామగ్రి అందజేత



సామగ్రి అందజేస్తున్న అందజేస్తున్న సభ్యులు

రాయికల్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బాలుర, బాలికల పాఠశాలలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం జాతీయ స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలో రాణించిన క్రీడాకారిణి ఎలిగేటి రిత్విక, క్రీడా ఉపాధ్యాయురాలు ఆడెపు సుజాత, సీనియర్ వ్యాయాయ ఉపాధ్యాయుడు బత్తిని భూమయ్యను సన్మానించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నర్సింహరెడ్డి, కడార్ల లక్ష్మీనర్సయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బత్తిని భూమయ్య సభ్యులు మచ్చశేఖర్, ఎలిగేటిఅనీల్, వాసంస్వామి, మోరహన్మాండ్లు, వాసం ప్రసాద్ ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వరశర్మ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం



సమావేశంలో మాట్లాడుతున్న ఉప వైద్యాధికారి

జగిత్యాల టౌన్: వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరి చేరవని, జిల్లా వైద్య అరోగ్య శాఖ ఉప వైద్యాధికారి జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఖాజీపుర పాఠశాల అవరణలో మహేబూబ్‌పుర కాలనీ వాసులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్ టీకా ప్రాముఖ్యం, పిల్లల అరోగ్యం తదితర అంశాలపై వివరించారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఐవో సమీయొద్దీన్, టీబీ అధికారి శ్రీనివాస్, హెచ్‌ఎం శ్రీనివాస్, సోయాబుల్లక్, రియాజొద్దీన్ మామ, ఖలీలొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

9వ రోజుకు మెడికల్ కళాశాల సాధన దీక్ష



సంఘీభావం తెలుపుతున్న బీసీ సంఘం సభ్యులు

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రముఖ వైద్యుడు సిరికొండ రవిశంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన సాధన దీక్ష మంగళవారానికి 9వ రోజుకు చేరుకుంది. దీక్షకు సారంగాపూర్ మండలం పెంబట్లకు చెందిన యూత్ సభ్యులు, జగిత్యాలకు చెందిన బీసీ సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే మెడికల్ కళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. హరి అశోక్ కుమార్, గాజుల నాగరాజు, చింత గంగాధర్, ఎన్నం కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సారంగాపూర్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వైస్ ఎంపీపీ కోండ్ర రాంచందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోనాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి క్రీడలను ప్రారంభించారు. అండర్-14, అండర్-17 బాలికల విభాగంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్పంచులు శేఖర్ గౌడ్, గుర్నాథం లక్ష్మిమల్లారెడ్డి, ఎంపీటీసీ కోలపాక లక్ష్మీరాజం, ఎంఈవో కాంతయ్య, ప్రధానోపాధ్యాయులు జానకి, పూసారం, రవీందర్ రెడ్డి, రవి గౌడ్, రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సహస్ర దీపోత్సవం


దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

కోరుట్ల: పట్టణంలోని పద్మనాయక వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం సహస్ర దినోత్సవం వైభంగా జరిగింది. ఈ సందర్భంగా గణనాథునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి అభిషేకం, వెయ్యి లడ్డులతో అర్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'వాల్ ఆఫ్ కైండ్‌నెస్' అద్భుత ఆలోచన

కోరుట్ల: వాల్ ఆఫ్ కైండ్‌నెస్ నిర్వాహణ ఒక అద్భుతమైన ఆలోచన అని మెట్‌పల్లి స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని వాల్ ఆఫ్ కైండ్‌నెస్ నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలు, ప్రశాంసా పత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మాట్లాడారు. ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతరానికి ఆదర్శంగా నిలుస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కోరుట్ల ఆల్ ఇన్ వన్ యూత్ నాయకులు ఎండీ ఫర్హాన్, ఎండీ అతార్, ఫారూఖ్, జునేద్, ఆరిఫ్, జనార్ధన్, మారుపాక మహేశ్, రహీం, సిరాజ్, సైబాస్, యూసుఫ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోరుట్ల: ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి పేర్కొన్నారు. మంగళశారం పట్టణంలోని 20వ వార్డులో గల తిలక్ రోడ్డు ప్రాంతంలో పారిశుధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా పనులను కమిషనర్ నర్సయ్య పర్యవేక్షించారు. ప్రజలు ఇళ్లల్లో పనికి రాని పాత్రల్లో, కూలర్, టైర్లలో నిలువ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. దోమల నివారణకు దోమల బెడదకు విస్తృతంగా స్ప్రే, బ్లీచింగ్ చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గిం చాలన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిర క్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ య్య, సానిటరీ జవాన్ రమేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవం

కోరుట్ల: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర సెకండరీ పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ క్రీడల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణానికి చెందిన పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఉషాకిరణ్, ప్రధాన కార్యదర్శి జక్కని ధనుంజయ్, క్లబ్ నాయకులు గండ్ర దిలీప్‌రావు, అన్నం అనిల్, ఆడెపు మధు, గుంటుక సురేశ్ బాబు, పోతని ప్రవీణ్, జీవన్‌రెడ్డి, శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారితో పాటు పలువురు ఉపాధ్యాయులు, పీఈటీలు, పీడీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల: భవన నిర్మాణ కార్మికులకు అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు మంగళవారం పిలుపునిచ్చారు. తెలంగాణ నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రిషియన్, వెల్డింగ్, పెయింటర్ కార్మికులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సద్వినియోగించుకోవాలన్నారు.

మొక్కల ధ్వంసంపై ఫిర్యాదు

కథలాపూర్: హరిత వనాల్లో భాగంగా అటవీ శాఖ ఆధ్వ ర్యంలో నాటిన మొక్కలను గొర్రెల కాపరులు ధ్వంసం చేశారని బీట్ అధికారిణి సరోజ మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కలికోట శివారులోని 663 కంపార్ట్‌మెంట్‌లో 800 మొక్క లను గొర్రెలతో ధ్వంసం చేయించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గొర్రెల కాపరులు పోలీస్‌స్టేషన్‌కు తరలివచ్చారు. ధ్వంసమైన మొక్కలను తమ సొంత ఖర్చులతో మళ్లీ నాటిస్తామని బీట్ అధికారి, వాచర్ గంగారాలకు హామీనిచ్చారు.

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందిస్తాయి

● ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల: పండుగలు సంస్కృతి, సంప్రదాయాలను మరింత పెంపొందిస్తాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 28వ వార్డులో యువ హిందూసేన యూత్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక నవరాత్రోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దైవారాధానతో మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అనిల్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

●26వ వార్డులో...

పట్టణంలోని 26వ వార్డులో గల రాంనగర్‌లో రాం యువసేన ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా రాం యువసేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథునికి భక్తులు పలు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహించారు. అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ ఇందూరి సత్యం, రాం యువసేన అధ్యక్షుడు బండారి రాజేశ్, నాయకులు మాడవేని నరేశ్, మామిడిపల్లి విజయ్, నాయకులు శ్రీకాంత్, శ్రీను, ప్రవీణ్, విజయ్, లక్ష్మీనారాయణ, చైతన్య, ధీరాజ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల


అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ లక్ష్యం పూర్తి చేయాలి


మొక్కలు నాటుతున్న ఎంపీడీవో తదితరులు

కోరుట్లరూరల్: హరితహారం మూడో విడుత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం పూర్తి చేయాలని కోరుట్ల ఎంపీడీఓ సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాపూర్, చిన్నమెట్‌పల్లి గ్రామాల మధ్య రెవెన్యూ ప్లాంటేషన్ నిర్మాణంలో భాగంగా సుమారు 800 మొక్కలను నాటించారు. నాటిన మొక్కలకు కంచెలను ఏర్పాటు చేయించారు. అదే విధంగా మోహన్ రావుపేట, గుమ్లాపూర్ గ్రామాల్లో వననర్సరీలను పరిశీలించారు. గుమ్లాపూర్‌లో 9 వేల మొక్కలు, మోహన్ రావు పేటలో 6 వేల మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అన్ని గ్రామాల్లో లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ భూమయ్య, మోహన్‌రావుపేట, చిన్నమెట్‌పల్లి గ్రామాల సర్పంచ్‌లు రాజేశ్, బండి జల భూమయ్య పాల్గొన్నారు.

● కోరుట్ల ఎంపీడీవో సంతోష్‌కుమార్

● వేతనాలను పెంచాలని ఎంపీడీఓకు వినతి

వయోజన విద్యా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ కోఆరినేటర్లకు వేతనాలను పెంచాలని కోరుతూ మంగళవారం ఎంపీడీఓ సంతోష్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. కోరుట్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్‌ను కలిసి పలు సమస్యలను విన్నవించారు. జీఓ నంబర్ 203 ప్రకారం పూర్తి స్థాయిలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న తాము మండల, గ్రామ స్థాయిల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. మండల స్థాయిలో కోఆర్డినేటర్లకు రూ. 30 వేలు, గ్రామ కోఆర్డినేటర్లకు రూ. 10 వేల చొప్పున వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షర భారత్ కోరుట్ల మండల, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.


ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న వీసీవోలు

సహకార భవనాన్ని కమిటీకి అప్పగించాలి


మాట్లాడుతున్న సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్

● పద్మశాలీ సంఘం

రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్

కోరుట్ల: ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్న చేనేత సహకార సంఘ భవనాన్ని తిరిగి సహకార సంఘ కమిటీకి అప్పగించాలని సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, పద్మశాలీ సంఘం చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటుక శ్రీనివాస్‌లు కోరారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలీ సంఘ భవనంలో సంఘ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల ధర్మపురిలో రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి సమ˘స్యను విన్నవించినట్లు తెలిపారు. ఇందుకు ఆయన సాను కూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత సహకార సంఘ భవనాన్ని తమకు ఆధీనం చేయగానే సంఘాన్ని పునరుద్ధరించి చేనేత పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పట్టణ ప్రధా న కార్యదర్శి రుద్ర సుధాకర్, చెన్న విశ్వనాథం, రాష్ట్ర నాయ కులు వాసం భూమానందం, జక్కుల ప్రసాద్, వాసాల గణేశ్, రుద్ర ఆనంద్, కటుకం వినయ్, జక్కుల ప్రవీణ్, వేముల లక్ష్మీపతి, అందె శివప్రసాద్, గుంటుక ప్రసాద్, జిందం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమ్మె వాయిదా

కోరుట్ల: జిల్లాలోని మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికుల వేత నాలు పెంచేందుకు ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం అంగీకరించడంలో 30న నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మంగళవారం ప్రకటించారు.

'ఉపాధి' సిబ్బందిపై ఎంపీడీవో ఆగ్రహం

కథలాపూర్: హరితహారంలో భాగంగా పలు గ్రామాలకు మొక్కలు సరఫరా చేసిన ట్రాక్టర్ యజమానులకు ఎందుకు రవాణా వ్యయం చెల్లించడం లేదని ఉపాధి సిబ్బందిపై ఎంపీడీవో గీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. 50 వేల మొక్కలకు చెల్లింపులో జాప్యంపై ప్రశ్నించారు. ఖాళీలు ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను భర్తీ చేసి హరిత హారం వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సూపరింట్‌డెంట్ కట్కం ప్రభు తదితరులున్నారు.

అయిలాపూర్‌లో డిజిటల్ శిక్షణ కేంద్రం ప్రారంభం

కోరుట్లరూరల్: మండలంలోని అయిలాపూర్ గ్రామంలో డిజిటల్ అక్షరాస్యత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామీణ డిజిటల్ సాక్షరత్ అభియాన్ లో భాగంగా డిజిటల్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ డిస్ట్రిక్ మేనేజర్ మమత, కోఆర్డినేటర్ సతీశ్, సింగిల్‌విండో చైర్మన్ పిడుగు రాజారెడ్డి, విలేజ్ కమిటీ సభ్యులు నునుగంటి సత్యం, సహకార సంఘం కార్యదర్శి కిషన్, వీఆర్వో ఉమేశ్, సెంటర్ ఇన్‌చార్జి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లకు ఇంటర్వ్యూలు

కథలాపూర్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం 2017-18 ఆర్థిక సంవత్సరానికి గానూ మంజూరైన 36 యూనిట్లకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దాదాపు 150 మంది యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోగా బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ గీత, మేనేజర్లు చిట్టిబాబు, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగూర్‌లో భారీ వర్షం

బీర్‌పూర్: తుంగూర్‌లో మంగళవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 30 నిమిషాల పాటు పడడంతో గ్రామంలోని మురికి కాలువలు నిండిపోయాయి. వర్షం కురవడంతో గ్రామంలోని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

వినాయకుడికి 56 రకాల వంటకాల నైవేద్యం

మేడిపల్లి: గోవిందారంలో ఫ్రెడ్స్ సర్కిల్ యూత్ అధ్వర్యంలో వినాయకుడి మండపంలో దీపాలంకణ చేశారు. వినాయకుడికి 56 రకాల పిండి పదార్థాల వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు మిర్యాల మారుతిరావు, సురేష్‌రావు, రమేష్, విజయ్, శేఖర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జిల్లా క్రీడల అభి వృద్ధి అధికారి శ్యాంప్రకాష్

జగిత్యాల అర్బన్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శ్యాంప్రకాష్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక మినీ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల్లో ప్రతీ ఒక్కరు రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసికోల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ప్రతీ విద్యార్థి క్రీడల కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. అంతకు ముందు బల్దియా చైర్‌పర్సన్ టి.విజయలక్ష్మి పోటీలను ప్రారంభించారు.

విజేతలు వీరే

మినీస్టేడియంలో నిర్వహించిన పోటీల్లో పలువురు క్రీడాకారులు ప్రతిభ చాటారు. కబడ్డీ బాలుర విభాగంలో ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్ జట్టు ప్రథమ స్థానం, ఐఐటీ చుక్కా రామయ్య పాఠశాల జట్టు ద్వితీయ, బాలికల విభాగంలో మొదటి స్థానంలో ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్ జట్టు, ద్వితీయ స్థానంలో జగిత్యాల కేజీబీవీ పాఠశాల జట్టు నిలిచాయి. ఖోఖో ఆటలో బాలుర విభాగంలో



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీవైఎస్‌వో

ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్ ప్రథమ స్థానంలో, జెడ్పీహెచ్ఎస్ ధరూర్ క్యాంప్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో ఓల్డ్ హైస్కూల్ జట్టు, ద్వితీయ స్థానంలో జ్యోతి హైస్కూల్ జట్లు నిలిచింది. బాస్కెట్ బాల్ ఆటలో బాలుర విభాగంలో చరణ్ జట్టు మొదటి స్థానంలో, వంశీ జట్టు ద్వితీయ స్థానంలో, బాలికల విభాగంలో మొదటి స్థానంలో కేజీఆర్ స్కూల్, ద్వితీయ స్థానంలో చైతన్య హైస్కూల్ జట్టు నిలిచాయి.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



బహుమతులు అందజేస్తున్న సభ్యులు

జగిత్యాల అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎస్‌కెఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కె.కిషన్ మాట్లాడుతూ తెలుగు భాషాభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలుగు భాష చాలా గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.అశోక్, అధ్యాపకులు రాజేష్, సిహెచ్ తిరుపతి, బూర్ల చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని నేతాజి కళాశాల ఆవరణలో తెలుగు భాషా దినోత్సవాన్ని టీబీసీ ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొండ లక్ష్మణ్, బండారు విజయ్, సింగం బాస్కర్ పాల్గొన్నారు.

రాయికల్: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా రాయికల్ కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు కరస్పాండెంట్ రాజురెడ్డి బహుమతులు అందజేశారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

జగిత్యాల టౌన్: నూతనపెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎన్‌జీవో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మారం జగదీశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోల సంఘం భవనంలో పాత పెన్షన్ విధానం కొనసాగింపు కోసం చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్క రిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ చేపట్టనున్నట్లు, సెప్టెంబర్ ఒకటిన భోజన విరామ సమయంలో జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల ఎదుట నిరసన, ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. టీఎన్‌జీవోల జిల్లా కన్వీనర్ సుద్దాల రాజయ్యగౌడ్, కో-కన్వీనర్ భోగ శశిధర్, టీ-ఉద్యోగ జేఏసీ గౌరవ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు సత్యం, విజయేందర్, గౌరిశెట్టి విశ్వనాథం, వెంకట్‌రెడ్డి, కమలాకర్, వకీల్ పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

జగిత్యాల అర్బన్: ఉపాధ్యాయ, ఉద్యోగులకు నష్టం కలిగించే నూతన పెన్షన్ విధా నాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న నిర్వహించే సీపీఎస్ విద్రోహ దిన ధర్నాను విజయవంతం చేయాలని బహుజన ఉపా ధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు దుమాల శంకర్‌బాబు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఉషోదయ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీంధర్, నాయకులు దివాకర్, బాలె గంగాధర్, లింగాల గంగాధర్, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

- **సీపీఎస్‌కు పెటాటీఎస్ మద్దతు**

సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహించతల పెట్టిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సామూ హిక సెలవు ఉద్యమానికి జిల్లా వ్యాయామ ఉపా ధ్యాయుల సంఘం మద్దతు ఉంటుందని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్య క్షుడు పడాల విశ్వప్రసాద్ ప్రకటనలో పేర్కొ న్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విదానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సుంచు అశోక్, పడాల కృష్ణప్రసాద్, చంద శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలో హైదరబాద్ పోస్టర్ అవిష్కరణ

జగిత్యాల టౌన్: ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణబ చివేతకు వ్యతిరేకంగా సెప్టెంబరు 2,3 తేదీల్లో నిర్వ హించనున్న అఖిల భారత సదస్సు పోస్టర్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాలలో పౌరహక్కుల సంఘం నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఎనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ సదస్సుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యలపై ఉద్యమించే హక్కు అందరికీ ఉందన్నారు. ఈ కార్య క్రమంలో చుక్క గంగారెడ్డి, వెల్పుల బాలయ్య, ఉప్పరాజు, లతశ్రీ, స్వర్ణ, వీణ పాల్గొన్నారు.

కొల్వాయిలో గణేష్ నిమజ్జనం

బీర్‌పూర్: మండలంలోని కొల్వాయిలో గణేష్ నిమజ్జనం నిర్వహించారు. గ్రామంలో బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని, గ్రామంలోని మరో మండలంలోని గణపతి విగ్రహాలను మంగళవారం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగు సులోచనమల్లేశం, ఎంపీటీసీ చెట్ల జలశ్రీను, సింగిల్ విండో చైర్మన్ పాత రమేష్, గ్రామ టీఆర్ఎస్ నాయకులు రామకిష్టు గంగాధర్ రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

జగిత్యాల రూరల్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల రూరల్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం పొలాస శివారులో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ప్లేట్ల వితరణ

జగిత్యాల అగ్రికల్చర్: జిల్లా కేంద్రంలోని న్యూహైస్కూల్ పాఠశాల విద్యార్థులకు జామాత్ ఇస్లామి అధ్యక్షుడు సోయబ్ హుల్ హక్ ఆధ్వర్యంలో 30 ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమీ సలావుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని రాంబజార్‌కు చెందిన జవ్వాజి గంగాధర్(65) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. బాదిత కుంటుంబాన్ని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. బండ శంకర్, పిడుగు ప్రభాకర్ రెడ్డి, శీలం సురేందర్, షేర్ విజయ్, సంతోష్‌రాజ్ తదితరులు ఉన్నారు.

తప్పిన ప్రమాదం

మేడిపల్లి: జగిత్యాల నుంచి మోత్కురావుపేటకు వెళ్తున్న జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కొండాపూర్ శివారులో అదుపు తప్పి గోతిలో దిగబడింది. ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వడానికి బస్సును రోడ్డు పక్కకు దింపడంతో పక్కనే ఉన్న మిషన్ బగీరథ పైపులైన్ గోతిలో దిగబడింది. బస్సు బాడీ నేలకు తగలడంతో బస్సు బోల్తా పడకుండా నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వారిని ఇతర బస్సులో గమ్య స్థానానికి తరలించారు.

బీర్‌పూర్‌లో 2కే రన్



మెమొంటో అందజేస్తున్న సభ్యులు

బీర్‌పూర్: నేషనల్ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎస్సై ఆరోగ్యం ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 35 మంది పాల్గొన్నారు. మొదటి విజేతగా భూక్య రాజేష్, ద్వితీయ విజేతగా వెంకటేష్, తృతీయ విజేతగా మహేష్ గెలుపొందారు. జ్ఞాపికతోపాటు నగదు పురస్కారాన్ని అందు కున్నారు. అనంతరం విజేతలను సన్మానించారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోనపల్లి అనితగంగాధర్, ఉప సర్పంచ్ భైరవేణి ఆంజనేయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో నవరాత్రోత్సవాలు



అన్నదానం నిర్వహిస్తున్న సభ్యులు

సారంగాపూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో మండపాల్లో కొలువైన గణనాథులకు భక్తులు భక్తి శ్రద్ధలతో నవరాత్రోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం పెంబట్ల ఫ్రెండ్స్ యూత్, కోనా పూర్ ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముప్పాల రాంచందర్ రావు, వైస్ ఎంపీపీ రాంచందర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచులు తోడేటి శేఖర్ గౌడ్, గుర్నాథం లక్ష్మిమల్లారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీరాజం, ప్రధా న కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచులు స్వామి, అశోక్,రాజన్న, రాజేశం, శీనివాస్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు సహకరించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

రాయికల్: సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబరు ఒకటో తేదీన నిర్వహించే సామూహిక సెలవుకు సహకరించాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు మంగళవారం మండలవిద్యాధికారి శ్యాంసుందరాచారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. నిరసన విజయవంతం చేయడానికి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు పాల్గొనాలని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ, ఎస్టీయూ, టీపస్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో 'టాస్క్‌ఫోర్స్' దాడులు..

● అక్రమ దందాలపై ఫుడ్ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ముప్పేట దాడి ● పాచిపోయిన బిర్యానీ, బూజుపట్టిన పచ్చళ్లు పట్టివేత

● నిర్వాహకులపై కేసులు నమోదు

కరీంనగర్ క్రైం : బిర్యానీ హౌజ్‌కు వెళ్లి గుమ గుమలాడే బిర్యానీని లొట్టలు వేసుకుంటూ తింటున్న భోజన ప్రియులు పారా హుషార్... పైకి కనపడుతున్న ఘుమఘుమలు, వాసనలు కేవలం పై పై మెరుగులే.. లోపల పాచిపోయిన బిర్యాని రైస్, దుర్గంధం వెలువడుతున్న మాంసం ముక్కలు.. ఇదీ కరీంనగర్‌లోని కొన్ని రెస్టారెంట్లలో వెలుగు చూస్తున్న అసలు నిజాలు. కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ అధికారులు మంగళవారం దాడులు చేసి నాణ్యత లేని పదార్థాలను వెలికితీశారు.

రెండు నెలలుగా కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ, కల్తీ దందాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.



బిర్యానీ హౌజ్‌లో సీజ్ చేసిన ఆహార పదార్థాలు

● శివాస్ బిర్యాని హౌజ్‌లో పాచిపోయిన..

కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తాలో ఉన్న శివాస్ బిర్యానీ హౌజ్‌పై మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా కుళ్లిపోయి దుర్గంధం వస్తున్న మాంసంతో తయారు చేస్తున్న బిర్యానీ, ఆహార పదార్థాలు బయటపడ్డాయి. వీటన్నింటిని సీజ్ చేసి షాపు యజమాని దూలం శివశంకర్‌పై కేసు నమోదు చేశారు. అధికారులకు అందిన సమాచారం మేరకు ఫుడ్ఇన్‌స్పెక్టర్‌తో కలిసి దాడులకు పాల్పడ్డారు. వాసన రాకుండా సుగంధ ద్రవ్యాలు ఉపయోగించి బిర్యానీలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అంతే కాకుండా మూడు రోజుల కింద మిగిలిన బిర్యానీ నుంచి మాంసం ముక్కలు తీసి మళ్లీ ఉపయోగిస్తూ వేడి బిర్యానీ రైస్‌తో కలిపి వడ్డిస్తున్నట్లు గుర్తించారు. ఆహార పదార్థాల శాంపిళ్లు సేకరించి, హైదరాబాద్‌లోని నాచారం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపించారు. రిపోర్టు అనంతరం నిర్వాహకులపై చర్యలు తీకుంటామని టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అమృత, తెలిపారు.

● క్వాలిటీ ఫన్ ఐస్‌క్రీం తయారీ కేంద్రంపై..

కరీంనగర్ రాంనగర్‌లో క్వాలిటీ ఫన్ కంపెనీ పేరుతో కల్తీ పదార్థాలు, నాసిరకపు ఐస్‌క్రీమ్ తయారు చేస్తున్న కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు దాడి చేసి నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. రాంనగర్‌లో కల్తీ పదార్థాలు ఉపయోగించి, నాసిరకంగా ఐస్‌క్రీమ్ తయారు చేసి జిల్లా అంతటికి సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు అధికారులు దాడి చేసి నాసిరకపు ఐస్‌క్రీమ్ ఉత్పత్తులను సీజ్ చేశారు. నిర్వాహకుడు దారపునేని కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. వెంటనే ఫుడ్ఇన్‌స్పెక్టర్ శాంపిల్స్ సేకరించి ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, ఫుడ్ఇన్‌స్పెక్టర్ అమృతశ్రీ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

● బూజుపట్టిన పచ్చళ్లు..

కరీంనగర్ కోతిరాంపూర్‌లోని ఒక ఇంటిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీ చేసి నాలుగు పెద్ద టాంక్‌లలో నిలువగా ఉన్న బూజు పట్టిన పచ్చళ్లు పట్టుకున్నారు. నిర్వాహకుడు జడల సదానందంను అదుపులోకి తీసుకున్నారు. శాంపిళ్లను ఫుడ్ఇన్‌స్పెక్టర్ అమృతశ్రీ సేకరించారు. నిర్వాహకుడిపై కేసు నమోదు చేశామని టాస్క్‌ఫోర్స్ సీఐ గౌస్‌బాబా తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు కిరణ్, నాగరాజు, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య..

గంభీరావుపేట : గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్‌కు చెందిన కొండాపురం నవత(21) అనే యువతి ఆత్మహత్యకు పాల్పడింది. నవత కొన్ని నెలలుగా అనారోగ్య కారణాలతో బాధపడుతోంది. తరుచూ ఫిట్స్, కడుపు నొప్పితో బాధపడుతున్న నవతను పలు ఆసుపత్రుల్లో చూపించి వైద్యం చేయించినా ఆరోగ్యం మెరుగు పడలేదు. దీంతో నవత తీవ్ర మనస్థాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ లింగమూర్తి తెలిపారు.

నేతన్న ఆత్మహత్య

గంగాధర : క్యాన్సర్ బారిన పడిన ఓ నేతన్న జీవితంపై విరక్తి చెంది బలవన్మణానికి పాల్పడిన సంఘటన ఇది. స్థానిక ఎస్సై స్వరూప్ రాజ్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన మిట్టపల్లి రాయమల్లు (75) అనే నేత కార్మికుడు సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మూత్రాశయంలో క్యాన్సర్ గడ్డ ఏర్పడినట్టు వైద్యులు తెలుపడంతో తీవ్రంగా కలత చెందిన రాయమల్లు అఘాయిత్యానికి పాల్పడినట్టు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్యకు పాల్పడ్డ రాయమల్లు

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

● న్యాయం చేయాలంటూ మృతుడి బంధువుల ధర్నా, రాస్తారోకో

● మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు



నారాయణ మృతదేహం

హుజూరాబాద్ టౌన్: హుజూరాబాద్-జమ్మికుంట రోడ్డు పనుల్లో భాగంగా చేపడుతున్న పనులలో అజస్స్ మిక్చర్ వాహనం ద్విచక్ర వాహనాన్ని నెట్టుకుంటూ వస్తున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో చికిత్స పొందుతూ మంగళవారం ఆసుపత్రిలో మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన ఆకుబత్తిని నారాయణ (70) హుజూరాబాద్‌కు మందులు కొనేందుకు తన టీవీఎస్ ఎక్స్‌ఎల్ ఏపీ 15బీజీ1668 నంబరుపై వచ్చాడు. ఈ క్రమంలో జమ్మికుంట రోడ్‌లో గల మహాత్మగాంధీ సూపర్ బజార్ ముందు తన ద్విచక్ర వాహనాన్ని నెట్టుకుంటూ వస్తుండగా రోడ్డు పనులు చేస్తున్న అజస్స్ మిక్చర్ టీఎస్ 02ఈహెచ్ 4824 అనే వాహనం ఢీ కొట్టడంతో నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే హోంగార్డు కుమార్ ఆటోలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రోడ్డు పనులలో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా పనులు చేయడంతో ప్రమాదం జరిగిందని, తమకు న్యాయం చేయాలని మృతుడి బంధువులు కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వద్ద అరగంట పాటు ధర్నా, రాస్తారోకో చేశారు. దీంతో భారీగా వాహనాలు నిలిచాయి. సంఘటన స్థలానికి సీఐ రమణామూర్తి, ఎస్ఐ లింగారెడ్డి చేరుకొని వారికి నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు. మృతుడి కుమారుడు రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● నారాయణ కుటుంబ సభ్యులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడి పరామర్శ

రోడ్డు ప్రమాదంలో మరణించిన నారాయణ కుటుంబ సభ్యులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఏసీపీ రవీందర్‌రెడ్డితో మాట్లాడి మృతుడి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

బుగ్గల శ్రీను హత్య కేసులో...నిందితులను విచారిస్తున్న పోలీసులు

గోదావరిఖని: గోదావరిఖనిలో సంచలనం సృష్టించిన బుగ్గల శ్రీను హత్య కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని సీఐ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో విచారిస్తున్నారు. హత్యకు గల కారణాల గురించి ఆరా తీస్తున్నట్టు సమాచారం.

రియల్ ఎస్టేట్ వివాదాల్లోనే హత్య చేసినట్టు నిందితులు పేర్కొంటున్నట్టు తెలుస్తున్నది. మంగళవారం రాత్రి హత్యకు వినియోగించిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. మంచిర్యాల జిల్లాలోని ఒక ప్రాంతం లో పోలీసులు ఈ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తున్నది. ఆటో డ్రైవర్‌తో పాటు నిందితులు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఈ హత్య విషయమై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

మేడిపల్లి: రంగాపూర్ గ్రామంలో బోయినిపెల్లి జగన్ మోహన్‌రావు (53) అనే రైతు విద్యుదాఘాతంతో మంగళవారం మృతి చెందాడు. జగన్ మోహన్‌రావు తన వ్యవసాయ మోటర్‌కు విద్యుత్ సరఫరా కావడంలేదని ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసి వైర్‌ను బాగు చేయడానికి స్తంభం ఎక్కాడు. స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి జగన్‌మోహన్‌రావు పోలంలో పడిపోయాడు. గమనించిన చుట్టుపక్కలవారు వచ్చే సరికే జగన్‌మోహన్‌రావు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.



మృతుడు జగన్‌మోహన్‌రావు

చికిత్స పొందుతూ కౌలురైతు మృతి

కమాన్‌పూర్ : అప్పుల బాధ తట్టుకోలేక వారం క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ మండల కేంద్రంలోని కిష్టంపల్లెకు చెందిన కారుపాకల కనకయ్య (50) అనే కౌలు చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మరణించాడు. కనకయ్య ఐదేళ్లుగా ఐదెకరాల భూమిని కౌలుకు తీసుకోని సేద్యం చేస్తున్నాడు. మూడెళ్లుగా పంట దిగుబడి రాక మూడు లక్షలకు పైగా అప్పయ్యాడు. అప్పు తీర్చే దారి లేక ఈనెల 22వతేదీన తన ఇంటి వద్ద పురగుల మందుతాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య స్వరూపా కుమారుడు మధు, కూతురు రజిత ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కళాశాల బస్సు ఢీకొని విద్యార్థికి గాయాలు

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయకాలనీలో మంగళవారం సాయంత్రం పాఠశాల విద్యార్థి నీలి సాయిరాంకీ(7)ని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన బస్సు(ఏపీ 15 టీసీ 3304) ఢీకొట్టింది. రాంకీని తన అత్తమ్మ కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ నుంచి ఇంటికి తీసుకెళుతుండగా వేగంగా వచ్చిన బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాంకీ ఎడమకాలుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బస్సును వెంబడించి పట్టుకున్నారు. బాలుడిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. బస్సును వన్‌టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్ శ్రావణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్ మద్యం మత్తులో బస్సు నడిపి ప్రమాదానికి కారణమయ్యాడని బాలుడి తల్లి సంధ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



గాయపడిన సాయిరాంకీ

సిరిసిల్లలో పట్టపగలు చోరీ

వ్యాపారి ఇంటి తాళాలు పగులగొట్టి రూ 7లక్షల అపహరణ

సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల పట్టణంలో పట్టపగలు దొంగలు చలరేగిపోయి ఇంటి తాళాలు పగులగోట్టి రూ 7లక్షల నగదును అపహరించుకపోయారు. పట్టణంలోని వెంకంపేట ప్రాంతానికి చెందిన పర్శవార్ జయరాం అనే వ్యక్తి వ్యాపారం చేస్తున్నాడు. మంగళవారం కుటుంబ సభ్యులతో వినాయకుడి పూజ కోసం వెళ్లారు. గమనించిన దొంగలు జయరాం ఇంట్లోకి వెళ్లి తాళాలు పగులగొట్టి బీరువాలోని రూ 7 లక్షల నగదు అపహరించారు. కొద్దిసేపటికి ఇంటికి చేరుకున్న జయరాం కుటుంబ సభ్యులు ఇంటి తాళం పగులగొట్టి ఉండటం చూసి ఆందోళన చెందిన దంపతులు ఇంట్లోకి వెళ్లి చూశారు. బీరువా తెరచి ఉండటంతో పాటు సామగ్రి చిందరవందరగా ఉండటంతో దొంగతనం జరిగినట్లుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. టౌన్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నిందితులు బీరువాలో ఉన్న నగదు మాత్రమే చోరీ చేశారు. అందులో ఉన్న వెండి, బంగారు ఆభరణాలను ముట్టుకోలేదు. పరిశీలించిన సీఐ క్ల్యూస్ టీంను రప్పించారు. వేలిముద్రలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్‌టీం సభ్యులు

విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ నిందితుడి అరెస్టు

గణేశ్‌నగర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన తిప్పర్తి రవీందర్‌ను మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్ఐలు పీవీచారి, పర్శరాములు, పీసీ రవిలు రవీందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

స్వప్నం..సాకారం



పూర్తి కావస్తున్న జైనా ఎత్తిపోతల పథకం

● రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తి
● ధర్మపురి నియోజకవర్గంలో 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: రైతుల స్వప్నం సాకారమైంది. వృథాగా పోతున్న గోదావరి జలాలు ఉపయోగంలోకి వచ్చాయి. ప్రభుత్వం చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి కావడంతో ఇక బీడు భూములకు సాగునీరు అందనుంది. ధర్మపురి నియోజకవర్గంలో రూ.71 కోట్లతో ఐదు ఎత్తిపోతల పథకాలు పూర్తి కాగా దాదాపు 12 వేల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలం కానుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు వృథాగా పోతున్న గోదావరి జలాలను వినియోగంలోకి తేవాలన్న సంకల్పంతో వీలున్న చోట ల్లా గోదావరిపై ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ధర్మపురి నియోజకవర్గంలో ఐదేళ్ల క్రితమే ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టినా అనేక అవాంతరాల మధ్య పనులు ప్రారంభం కాలేదు. దీంతో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకుని భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నిధులు మంజూరు చేయడంతో ఎత్తిపోతల పథకాలను వేగవంతంగా పూర్తి చేశారు. దీంతో చాలా కాలంగా సాగునీరందక వృథాగా ఉంటున్న భూములు పచ్చని పంటలతో కళకళలాడనున్నాయి.



రాయపట్నంలోని ఎత్తిపోతల పథకం

జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, రాయికల్, బీర్‌పూర్, ధర్మపురి, వెల్గటూర్ మండలాలను ఆనుకుని గోదావరి ప్రవహిస్తోంది. యేటా వేలాది టీఎంసీల నీరు వృథాగా పోతుండడంతో గోదావరి పరివాహక ప్రాంత రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. గోదావరి నీరు రైతులకు ఉపయోగపడేలా చేయాలని 2012లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను మంజూరు చేసింది. ధర్మపురి మండలంలోని రాయపట్నం, తిమ్మాపూర్, రాజారం, జైనా, దొంతాపూర్‌తో పాటు ఎడవెల్లి ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలు చేపట్టాలని నిర్ణయించారు. అటు అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. కానీ అప్పటి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నత్తనడకన సాగాయి.

ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ ఆరు ఎత్తిపోతల పథకాల కోసం రూ.81 కోట్లు మంజూరు చేయించారు. రాయపట్నం వద్ద ఎత్తిపోతల పథకానికి రూ. 13 కోట్లు మంజూరు కాగా 1300 ఎకరాల ఆయకట్టు, తిమ్మాపూర్ ఎత్తిపోతల పథకానికి రూ.19.20 కోట్లు మంజూరు కాగా, 2300 ఎకరాల ఆయకట్టు, రాజారం ఎత్తిపోతల పథకానికి రూ.10 కోట్లు మంజూరు కాగా, 1200 ఎకరాల ఆయకట్టు, జైనా ఎత్తిపోతల పథకానికి రూ.11 కోట్లు మంజూరు కాగా, 1100 ఎకరాల ఆయకట్టు, దొంతాపూర్ ఎత్తిపోతల పథకానికి రూ.18.30 కోట్లు మంజూరు కాగా, 2 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఎడపెల్లి ఎత్తిపోతల పథకానికి రూ.10 కోట్లు మంజూరు కాగా పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. 2012లోనే తిమ్మాపూర్, ఎడవెల్లి గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత జైనా, రాజారం, దొంతాపూర్, రాయపట్నం గ్రామాల్లో కూడా పనులు ప్రారంభించారు. 2014-15 సంవత్సరంలో పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు.

● మంత్రి ఆదేశాలతో పనులు వేగవంతం..

ధర్మపురి మండలంలో అసంపూర్తిగా ఉన్న రాయపట్నం, తిమ్మాపూర్, జైనా, రాజారం, దొంతాపూర్, ఎడవెల్లి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు మంత్రి హరీష్‌రావు ఈ ప్రాజెక్ట్‌లపై దృష్టి కేంద్రీకరించారు. నెల రోజుల క్రితం జగిత్యాల జిల్లాలో పర్యటించి, రోళ్లవాగు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మపురి మండలంలో పర్యటించారు. గోదావరి ఒడ్డున ఉన్న రాయపట్నం వద్ద నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల పనులను స్వయంగా పరిశీలించారు. నత్తనడకన సాగుతుండటంతో కాంట్రాక్టర్లను, అధికారులను మందలించారు. పనుల్లో వేగం పెంచాలని, నెల రోజుల్లో పనులు పూర్తి కాకపోతే అధికారులను ఇంటికి పంపుతామని హెచ్చరించారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి కాంట్రాక్టర్ల చేత పనులు పూర్తి చేయించారు. రాజారం, జైనా, దొంతాపూర్ ఎత్తిపోతల పథకాలకు ట్రయల్‌రన్ నిర్వహించారు. రాజారం వద్ద కొంత మైనర్ రిపేర్ చేయాల్సి వచ్చింది. జైనా, దొంతాపూర్‌లో డిస్ట్రిబ్యూషన్ పైపులు కొన్ని చోట్ల అమర్చాల్సి ఉంది. దీంతో రాజారం, జైనా ఎత్తిపోతల పథకాల ప్రారంభోత్సవాలను వాయిదా వేశారు. రాయపట్నం, తిమ్మాపూర్ ఎత్తిపోతల పథకాలు పూర్తి కావడంతో మంత్రి హరీష్ రావు చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. రాజారం, జైనా, దొంతాపూర్‌లో నిర్మించిన ఎత్తిపోతల పథకాలను నెల రోజుల్లో పూర్తి చేయాలని మంత్రి హరీష్‌రావు ఆదేశించారు. స్వయంగా తానే నెల రోజుల తర్వాత వస్తానని, ఈ మూడు పథకాలను ప్రారంభించడంతో పాటు దమ్మన్నపేట, స్తంభంపెల్లి, వెల్గటూర్‌లో నూతన ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేస్తానని హామీ ఇవ్వడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

● నీళ్లొస్తే బతుకులు బాగుపడతాయి..

\- బూరగడ్డ రాజు, రైతు, తిమ్మాపూర్



ఎత్తిపోతల పథకంతో మా ఊరిలో పంటలకు నీళ్లు వస్తున్నాయి. ఎన్నో ఏళ్లుగా సాగునీరు లేక భూములన్నీ బీడుగా మారాయి. పంటలకు నీళ్లొస్తే మా బతుకులు బాగుపడతాయి. ఎత్తి పోతల పథకం ప్రారంభంకావడం ఆనందంగా ఉంది.

● ఎత్తిపోతల పథకాలతో బీడు భూములకు సాగునీరు..

\- కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే, ధర్మపురి



ఎత్తిపోతల పథకాలతో బీడు భూములకు సాగునీరు అందనుంది. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు గోదావరి జలాలను వినియోగంలోకి తెస్తున్నాం. ఎత్తిపోతల పథకాలకు ప్రతిపాదనలను సీఎం దృష్టికి తీసుకుపోగానే నిధులు మంజూరు చేయడంతో సకాలంలో పనులు పూర్తి చేయగలిగాం. ఇప్పటికే ఆరు ఎత్తిపోతల పథకాలు పూర్తయ్యాయి. మరో మూడు చోట్ల ఎత్తిపోతల పథకాలకు ప్రతిపాదనలు పంపుతున్నాం. వీటి వల్ల 20 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుండటంతో ఆ భూములన్నీ సస్యశ్యామలం కానున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నా.


రానున్న ఐదు రోజుల్లో

తేలికపాటి వర్షాలు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాల జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పొలాస పరిశోధనా క్షేత్రం ఏడీఆర్ డాక్టర్ ఎస్.లక్ష్మణ్ తెలిపారు. హైదరాబాద్ నుంచి అందిన సమాచారం ప్రకారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని, 2-10 మి.మీ.ల వర్షం కురిసే అవకాశం ఉందని ఆయన చెప్పారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29-30 డిగ్రీల సెల్సియస్ వద్ద, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదవుతాయని వివరించారు. గాలిలో తేమ ఉదయం 88-91 శాతం మేరకు, మధ్యాహ్నం 78-80 శాతం మేరకు ఉంటుందని తెలిపారు.

శ్రీరాంసాగర్‌కు వరద నీరు

● ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీలు



ప్రాజెక్ట్‌లో పెరిగిన నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లో మళ్లీ వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో సోమవారం రాత్రి నుంచే ప్రాజెక్ట్‌లోకి నీటి ఉధృతి పెరుగుతూ వచ్చింది. మంగళవారం రాత్రి వరకు ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీ(1070.50 అడుగులు)లకు చేరుకుంది. మంగళవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి 11,578 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, ఉదయం 6 గంటల వరకు ప్రాజెక్ట్ నీటిమట్టం 29.26 టీఎంసీ(1070.20అడుగులు)లుగా ఉంది. ఉదయం 10 గంటలకు 22,353 క్యూసెక్కులకు పెరుగగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 22,974 క్యూసెక్కుల నీరు వచ్చింది. సాయంత్రం నుంచి కాస్త తగ్గుముఖం పట్టింది. 4 గంటలకు 18,542 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, రాత్రి 6 గంటలకు 16,642 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ (1091 అడుగులు)లు కాగా, మంగళవారం రాత్రి వరకు నీటిమట్టం 29.934 టీఎంసీ(1070.50 అడుగులు)లుగా ఉంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 36.103 టీఎంసీ(1073.40 అడుగులు)లుగా ఉంది. మొత్తం జూన్ 1 నుంచి ఇప్పటివరకు ప్రాజెక్ట్‌లోకి 21.400 టీఎంసీల నీరు వచ్చి చేరింది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



